


పాఠశాల పేరా.. విధ్వంసమా!?

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయండి'..

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 80 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- మంగళవారం 19 మార్చి 2024




## గవర్నర్ తమిళిసై రాజీనామా

- ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు
- రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
- రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళిసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళిసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. వివరాలు 2లో

## తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి

- తాను మహిళా శక్తిని నమ్ముకున్నాను
- రోజురోజుకు పెరుగుతున్న బిజెపి బలం
- మూడోసారి గెలుపు బిజెపిదే
- కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే
- లిక్కర్ కేసుతో ఢిల్లీకి చేరిన అవినీతి డబ్బు
- కవిత కేసుపై జగిత్యాల సభలో ప్రధాని మోడీ ప్రస్తావన



**జగిత్యాల,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంత మైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు.తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని వివరాలు 2లో

## తెలంగాణలో 4 రోజులు వర్షాలు..

- ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. నేటి (మార్చి 18) నుంచి 4 రోజుల పాటు రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు.ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నల్గొండ, వికారాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో కురుస్తాయని తెలిపింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక వివరాలు 2లో

## ఒకసారి ఓడితే నష్టమేమీ లేదు

- బీఆర్ఎస్ అధినేత కెసిఆర్...



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారం కోల్పోవడంపై బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. పద్నాలుగేళు రాష్ట్ర సాధన కోసం పదేళ్లు ప్రగతి సాధన కోసం తన ఉద్యమం సాగిందని చెప్పారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో సోమవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువా వేసి ఆహ్వానించిన కేసీఆర్ పార్టీ నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు. బహుజనుల విషయమై మాట్లాడుతూనే అసెంబ్లీ ఎన్నికల ఓటమి పరిస్థితులపై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నమ్మి ప్రజలు అటు వెళ్లారని.. ఇప్పుడు వారికి వాస్తవం అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ఒకసారి ఓడితే నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా ఒకేలా ఉండాలని తెలిపారు.'పాలకుల మీద ఐకమత్యంతో పోరాటం చేసి హక్కులు సాధించుకోవాలే. కలగలిసి పోవాలంటే ఏం చేయాలో ఆలోచన చేయాలి. అగ్రవర్ణాల్లోని పేదలతో కూడా కలుపుకు పోవాలి. ప్రతీప శక్తులమీద పోరాడుతూనే కలిసివచ్చే శక్తులను కలుపుకపోవాలి. వారి శక్తిని మనం ఉపయోగించుకోవాలి. 20 శాతం ఉన్న దళితులు ఐక్యంగా నిలబడితే సాధించలేనిదేమీ లేదు' అని కేసీఆర్ చెప్పారు. రాజకీయాల్లో అనేక కష్టాలు వస్తాయి. తట్టుకొని నమ్మిన సిద్ధాంతం కోసం ముందుకు సాగాలి. దేశానికే ఆదర్శంగా మన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినం' అని గుర్తు చేశారు.ఉద్యమ కాలాన్ని గుర్తు చేసుకున్న కేసీఆర్.. 'తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో నేను తిన్న తిట్లు ఎవరూ తినలే. నా మీద దండకాలు కూడా రాసిండ్రు. ఎన్ని కష్టాలెదురైనా ప్రలోభాలు పెట్టినా తెలంగాణ వాదాన్ని వదల్లేదు. అవసరమైన పంథాను ముందుపెట్టి తెలంగాణ కోసం పోరాటం లో కేంద్రాన్ని గజ్జున వణికించినం. శూన్యం నుంచి సుడిగాలిని సృష్టించినం. గిటువంటి సమస్యలెన్నో వివరాలు 2లో

## ఆ ముగ్గురితో కవితకు లింకులు..

- ఇప్పటికే 128 కోట్ల ఆస్తులు సీజ్.. ఈడీ సంచలన ప్రకటన




## హస్తినలో రేవంత్.. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యారు. 100 రోజుల పాలన, హామీల అమలుపై హైకమాండ్‌కు రేవంత్ వివరణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ బలోపేతం, నేతల చేరికలపై సోనియా గాంధీతో రేవంత్ రెడ్డి చర్చిస్తున్నట్లు సమాచారం.

### అభ్యర్థుల ఎంపికపై చర్చలు..

అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారంపై అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతున్నారు. కాగా, రేపు లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో.. రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. అలాగే మేనిఫెస్టో ముసాయిదా ఖరారుపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లో రేవంత్ రెడ్డి పాల్గొనబోతున్నారు.ఈ సమావేశంలో తెలంగాణలోని 13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేయనుంది. కాంగ్రెస్ తొలి జాబితాలో ఇప్పటి వరకు 4 లోక్‌సభ స్థానాలకు (మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జహీరాబాద్, నల్గొండ) అభ్యర్థులను ప్రకటించింది. ఇక వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, పెద్దపల్లి, భువనగిరి, చేవెళ్ల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, వివరాలు 2లో

## ఈడీ విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ జల్ బోర్డ్(డీజేబీ)కు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సోమవారం ఈడీ విచారణకు గైర్హాజరయ్యారు. చట్ట విరుద్ధంగా ఈడీ నోటీసులు జారీచేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సందర్భంగా మండిపడింది.ఎన్నికల్లో ప్రచారం చేయకుండా కేజ్రీవాల్‌ను కేంద్రంలోని అధికార బీజేపీ టార్గెట్ చేసిందని ఆరోపించింది. కాగా, ఆప్ నేత సత్యేందర్ జైన్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిలు పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.



## గవర్నర్ తమిళిసై రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమాచారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది. దీనికి కారణం అక్కడ సొంత సామాజికవర్గం ఎక్కువగా ఉండటమే.

## తెలంగాణలో 4 రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

వీదుగా ఉత్తర కేరళ వరకు ద్రోణి కొనసాగుతున్నట్లు వెల్లడించింది.ఇక శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 9 జిల్లాల్లో వందకుపైగా ప్రాంతాల్లో వర్షాలు కురిసినట్లు వాతావరణశాఖ తెలిపింది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలాల్లో 5 సెం.మీ., కరీంనగర్‌లో 4 సెం.మీ. వర్షపాతం నమోదైందనట్లు వెల్లడించారు. ఆదివారం కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలు కురిశాయి. వర్షాలతో రాష్ట్రమంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు తగ్గుముఖం పట్టాయి. ఇవాళ హైదరాబాద్ చల్లని వాతావరణం ఉంటుందని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## ఢిల్లీకి సీఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ ఢిల్లీ వెళ్లనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన హాజరుకానున్నారు. ఈనెల 19న సీడబ్ల్యూసీ కీలక సమావేశం ఏర్పాటు చేశారు. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నారు.ఇప్పటికే పేద మహిళలకు లక్ష రూపాయలు ఇవ్వడం.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం వంటి అనేక హామీలు గుప్పించిన కాంగ్రెస్..మరికొన్ని హామీలతో మేనిఫెస్టో రూపకల్పన చేసింది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్న లోక్ సభ అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. వివిధ రాష్ట్రాల్లో భాగస్వామ్య పార్టీలతో సీట్ల సర్దుబాటుపై కుదిరిన ఒప్పందాలకు ఆమోద ముద్ర వేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే చివరి సీడబ్ల్యూసీ సమావేశం కానుంది.

## హస్తినలో రేవంత్.. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..

(మొదటి పేజీ తరువాయి)

మెదక్, నిజామాబాద్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితా పెండింగ్‌లో ఉంది.ఈ స్థానాలకు సంబంధించి ఆశావహులు ఎవరు? అక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది? వంటి అంశాలన్నింటిపై సోనియా, రాహుల్ గాంధీలతో రేవంత్ చర్చిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు ఎన్నికల ప్రచార అంశంపై కూడా చర్చించనున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సోనియా, రాహుల్ గాంధీలను సీఎం రేవంత్ ఆహ్వానించనున్నారు.

# తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి మద్దతు పెరుగుతోందని కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయని, బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయమని, బిజెపికి ఓటు వేయాలని తెలుగులో ప్రధాని మోడీ చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఎంతగా గెలిపిస్తారో అంతగా తాను బలోపేతం అవుతానని, తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుకొచ్చామని, తెలంగాణలో లక్ష కోట్ల విలువైన ధాన్యం కొన్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో తాను తెలంగాణకు రావడం ఇది రెండోసారి అని, తెలంగాణ కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి బిజెపికి మద్దతు పెరుగుతోందన్నారు. మాల్కాజ్‌గిరిలో బిజెపి ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. శక్తి రూపంలో మహిళలు తనని ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని, శక్తిస్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెల కోసం పూజారిగా ఉన్నానని, శక్తిస్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మోడీ స్పష్టం చేశారు. తాను భారతమాత పూజారిని అని పేర్కొన్నారు.ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల ఇది అని ప్రశంసించారు. కాంగ్రెస్ తెలంగాణ ఆశలను నాశనం చేసిందని, తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ దోచుకొని ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను తమ ఎటిఎంలాగా మార్చుకుందని, తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని దుయ్యబట్టారు. ఒక దోపిడీదారు? మరో దోపిడీదారుపై పోరాటం చేయలేదని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడం మానేసి, బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకున్న వారిని తాము విడిచిపెట్టేది లేదు అని, కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ దోపిడీని పరిశీలించినా దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయని, 2 జి స్పెక్ట్రమ్ కేసులో డిఎంకె పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరిందని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసిందని, ఢిల్లీ మద్యం విషయంలోనూ బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆయన చురకలంటించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయండి'..

**- స్పీకర్‌కు బీఆరెఎస్ శాసనసభాపక్షం ఫిర్యాదు**

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ శాసనసభాపక్షం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ హైదర్‌గూడలోని స్పీకర్ నివాసానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం పార్టీ ఫిరాయించిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు పిటిషన్‌ను అందజేశారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లో చేర్పించుకొని ఆనందం పొందుతున్నాడని మండిపడ్డారు. 'నువ్వు కొట్టినావ్ మేము తీసుకున్నాం.. మేము కొట్టినప్పుడు రేవంత్ రెడ్డి.. నువ్వు లేవకుండా పోతావ్.' అని ఘూటు కామెంట్స్ చేశారు. సింహం ఒక అడుగు వెనక్కి వేసిందంటే.. తిరిగి నాలుగు అడుగు ముందుకు దూసుకు వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



బీఆర్ఎస్‌కు భారీ షాక్.. కాంగ్రెస్ గూటికి దానం, రంజిత్ రెడ్డి

కాగా, ఆదివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఇద్దరూ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాంతో దానంపై అనర్హత వేటు వేయాలని ఇవాళ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కలిసి పిటిషన్ ఇచ్చారు. అయితే ఈ పిటిషన్‌పై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లో పెద్దగా ప్రభావం చూపకపోయినా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రం సత్తా చాటింది. అన్ని స్థానాలు కైవసం చేసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి రేవంత్ మంత్రివర్గంలో ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ మంత్రి పదవి ఆఫర్‌తోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే కాకుండా దానంను సికింద్రాబాద్ ఎంపీగా బరిలోకి దింపేందుకు కాంగ్రెస్ రెడీ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి

# ఒకసారి ఓడితే నష్టమేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

చూసినం ఇదో లెక్కగాదు. మీలాంటి యువత నాయకత్వం ఎదిగితే.. ఈ చిల్లర వచ్చిపోయే వాళ్ల ఇట్లాంటి స్వార్థ పరుల అవసరం ఉండదు' అని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల వరకు మీరంతా నాయకులుగా ఎదగాలని సూచించారు.'దేశంలో ఇంతవరకూ దళిత బంధు వంటి పథకం ఎవరూ తీసుకురాలేదు. అనేక చర్చలు మేధోమథనం తర్వాత రైతుబంధు తీసుకువచ్చాం. సాగునీటి ప్రాజెక్టులను తెచ్చినం తద్వారా రాష్ట్రంలో మూడు కోట్ల టన్నులకు ధాన్యం ఉత్పత్తి చేరుకుంది' అని కేసీఆర్ గుర్తు చేశారు.'నాటి ఉద్యమ కాలంలో అనివార్యంగా కొన్ని మాటలు అనాల్సి వచ్చిందే తప్ప ఎట్లబడితే అట్లా అసభ్యంగా బూతు మాటలు మాట్లాడలేదు. పరుష పదాలతో దురుసు మాటలతో తిట్టలేదు' అని వివరించారు. 'ప్రజా జీవితం అన్నప్పుడు ఓడినా గెలిచినా ఒకేలా ఉండాలే. మన ప్రజలు మన రాష్ట్రం అనే పద్ధతిలోనే ముందుకుసాగాలి. అధికారం ఉంటే ఒకతీరు లేకుంటే మరో తీరు ఉండొద్దు' అని సూచించారు. 'అగాధంలో ఉన్న తెలంగాణకు బీఆర్ఎస్ పాలనలో ధైర్యం వచ్చింది. ఇవి ఎక్కడ పోవు. వచ్చేటాయన ఎక్కువ ఇస్తాడనే ఆశకు పోయి మోసపోయింద్రు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నమ్మి అటు మళ్లారు. ఇప్పుడు ప్రజలకు అర్థమైతున్నది వాస్తవం. ఒకసారి ఓడితే నష్టమేమీ లేదు. గాడిద వెంట పోతేనే గదా గుర్రాల విలువ తెలుసుద్ది' అని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యంగ్యాంస్త్రాలు సంధించారు.తాను ఒక్కసారి మాటిస్తే మడమ తిప్పకుండా ఉంటానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు రెండున్నర సంవత్సరాలుగా బీఎస్పీ పార్టీలో 50 వేల కిలోమీటర్ల వరకు యాత్ర చేసి, బహుజనులను చైతన్యపరిచామని చెప్పారు. బహుజన వాదం, తెలంగాణవాదం రెండూ ఒకటేనని.. ఈ రెండూ అణచివేతకు గురయ్యానని చెప్పారు. ఈ రెండు ఒక్కటైతేనే.. తెలంగాణ రాష్ట్రం మరింత బలపడుతుందని తెలిపారు. తాను నిజంగానే అమ్ముడుపోతే.. అధికార పార్టీలో ఉండేవాడినని తనపై వస్తున్న విమర్శల్ని తిప్పికొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### ప్యాకేజీల కోసం కాదు, ప్రజాసేవ కోసమే...

పరిస్థితులకు అనుగుణంగా కొత్త దారిని వెతుక్కోవాల్సి వచ్చిందని వివరించిన ప్రవీణ్‌కుమార్.. తన నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా బీఎస్పీ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే తాను బీఆర్ఎస్‌లోకి చేరానన్నారు. తాను ప్యాకేజీల కోసం కాదు, ప్రజాసేవ కోసమే ఈ పార్టీలోకి చేరడం జరిగిందని స్పష్టం చేశారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందేనని.. ఇదే తాను నమ్మిన ధర్మమని చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లలో స్వర్ణయుగాన్ని చూసిందని.. ఇప్పుడు కేసీఆర్ అధికారంలో లేకపోయినా ప్రజల గుండెల్లో ఉన్నారని చెప్పారు. బహుజన వాదం అంటే స్వార్థపరులు ఉండేది కాదన్న ఆయన.. తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకొని వచ్చామని తెలిపారు. తన గుండెల్లో ఇప్పటికీ బహుజన వాదం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య, గువ్వల బాలరాజు, మాజీ చైర్మన్లు రవీందర్ సింగ్, బాలరాజు యాదవ్, తదితరులున్నారు

## ఆ ముగ్గురితో కవితకు లింకులు..

**- ఇప్పటికే 128 కోట్ల ఆస్తులు సీజ్.. ఈడీ సంచలన ప్రకటన**

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న ఈడీ రెండు రోజులుగా విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. కవిత అరెస్టుపై.. ఈడీ అధికారిక ప్రకటన చేసింది. ఈ ప్రకటనలో సంచలన విషయాలను ఈడీ వెల్లడించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసి.. కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుని.. విచారిస్తున్నామని ఈడీ స్పష్టం చేసింది. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో సోదాలు నిర్వహించామని తెలిపింది. అయితే.. సోదాలు చేస్తున్న సమయంలో కవిత కుటుంబ సభ్యులు ఆటంకం కలిగించారని పేర్కొంది.ఇదిలా ఉంటే.. ముందు నుంచి చెప్తూ వస్తున్న.. వంద కోట్ల ముడుపుల వ్యవహారంలో ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉందని మరోసారి ఉద్ఘాటించింది ఈడీ. ఆమ్ ఆద్మీ పార్టీ




నేతలతో కలిసి ఢిల్లీ లిక్కర్ పాలసీని లీక్ చేసి.. అందుకు వారికి వంద కోట్ల ముడుపులను కవిత చెల్లించారని వెల్లడించింది. మద్యం పాలసీ రూపకల్పనలో కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్ మనీష్ సిసోడియాతో కలిసి కుట్ర చేశారని ఆరోపించారు. ఆప్ నేతలకు రూ.100 కోట్ల ముడుపుల చెల్లింపులో కవిత క్రీయశీలక పాత్ర పోషించిందని ఈడీ పేర్కొంది. ఇందుకు సంబంధించిన విషయాలపైనే.. లోతుగా విచారిస్తున్నామని ఈడీ వివరించింది.ఈ లిక్కర్ స్కాంలో నిందితులైనా ఆప్ నేతలు మనీష్ సిసోడియా, ఎంపీ సంజయ్ సింగ్, విజయనాయర్‌లతో కవితకు లింకులు ఉన్నాయని ఈడీ ఆరోపించింది. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఇప్పటి వరకు 240 చోట్ల సోదాలు చేసినట్టు తెలిపింది ఈడీ. 5 సప్లిమెంటరీ ఛార్జ్ షీట్‌లు దాఖలు చేసినట్లు ఈడీ పేర్కొంది. ఇప్పటివరకు రూ.128.79 కోట్ల ఆస్తులను గుర్తించి జప్తు చేశామని ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే మనిష్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్ సహా ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశామని తెలిపారు.ఇదిలా ఉంటే.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో భాగంగా మనీలాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత ఇంటిపై ఈ నెల 15న సోదాలు చేసి.. అదే రోజు రాత్రి అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి రోజు ఢిల్లీలో రౌస్ ఎవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా.. కవితకు న్యాయస్థానం 7 రోజుల రిమాండ్‌కు అనుమతించింది. కస్టడీలో భాగంగా కవితను ఈడీ అధికారులు.. తాము సేకరించిన ఆధారాలను చూపిస్తూ విచారిస్తున్నట్టు సమాచారం.

# వరంగల్ లోకసభ స్థానానికి తనకు అవకాశం ఇవ్వాలి

**- కాంగ్రెస్ యువనేత చింతా ప్రవీణ్ (ఎన్నారై)**

**హనుమకొండ ప్రతినిధి,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే లోకసభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ తన కేటాయిస్తే, ఓరుగల్లులో విజయం సాధించి మూడు రంగుల జెండా ఎగరవేస్తానని కాంగ్రెస్ యువనేత చింతా ప్రవీణ్ కుమార్(ఎన్నారై) అన్నారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ యువనేత చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. వరంగల్ లోకసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తాను ఇప్పటికే సామాజిక కోణంలో విద్య, వైద్యంలో ప్రజలకు నా సహాయ సహకారాలు




అందించాలని, ఒక ప్రజా ప్రతినిధిగా మరింత సేవ చేసుకునే భాగ్యం కలుగుతుందని, దీనిపై అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా చింత ప్రకాష్ మాట్లాడుతూ.. నేటి యువతరంలో చింత ప్రవీణ్ కుమార్ కు అవకాశం ఇస్తే.. అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, విజయాన్ని సోనియమ్మ కు బహుమతిగా అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా మైనార్టీ ఆర్గనైజర్ జాఫర్ బాబా, ఖిలా వరంగల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత రాజు, తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు దశరథం, గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల రవి, కాంగ్రెస్ నాయకులు శివకుమార్, కొమ్ము అబ్బయ్య, గాదె నవీన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన ఎలగొండ ప్రవీణ్

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండా మురళి**

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలగొండ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.హైదరాబాద్ లోని రాష్ట్ర అటవీ, పర్యా వరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు పసునూటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు సమక్షంలో ఎలగొండ ప్రవీణ్ తో పాటు గొర్రెకు ంట మాజీ సర్పంచ్ మ్యాదరబోయిన చక్రపాణి, బి ఆర్ ఎస్ నాయకులు నమిండ్ల క్లిమెంట్ జన్ను నర్సయ్య ,ఇంద మనోజ్,ఏకుల రాజు, జన్నులెనిన్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండా మురళి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూటి కృష్ణారెడ్డి, కట్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్లను ఆర్ధికంగా ఆదుకోవాలి

**- టిజిపిఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరు యాదయ్య**

**హైదరాబాద్, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ల అందరిని ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఉన్నదని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరు యాదయ్య విజ్ఞప్తి చేశారు. ఆటో బతుకులు సీరియల్స్ కు సంబంధించిన పోస్టర్ ను సోమవారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని స్వాగతిస్తున్నామనీ అదే క్రమంలో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఆర్థికంగా వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదన్నారు. పెరిగిన




పెట్రోల్ చార్జీలతో పాటు ట్రాఫిక్ పోలీసుల వేధింపులు, సొంత ఆటోలు లేకపోవడంతో ఆటో అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ భారమై పిల్లలను పోషించుకోలేని, ఇంటి కిరాయిలు కట్టుకోలేక దుర్భర పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో సుమారు 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, కుటుంబ సభ్యులందరూ రోడ్డున పడ్డారని చెప్పారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కష్టాలు"ఆటో బతుకులు"సీరియల్ లో కళ్లకు కట్టినట్టుగా చూపించారని అన్నారు. అనంతరం సీరియల్లో నటించిన చిత్ర యూనిట్ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హీరో రవికుమార్, బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మారయ్య, టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు సీరియల్ నటుడు దార మధు, చిత్ర యూనిట్ సభ్యులు మాతంగి శివ రాజ్ లు పాల్గొన్నారు.

# పోస్టర్లు, కరపత్రాలు ప్రభుత్వ అనుమతి ఉంటేనే.. ముద్రించాలి



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ప్రభుత్వ అనుమతి ఉంటేనే ముద్రించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ముద్రించిన పత్రాల వివరాల సంఖ్యతో పాటు ముద్రించిన వారి పేరు ఫోన్ నెంబరు కరపత్రాలు పోస్టర్లపై ఉండాలన్నారు. ఏ జిల్లాలో కరపత్రాలు పోస్టర్లను ముద్రించారో ఆ జిల్లా కలెక్టర్/ ఎన్నికల అధికారికి తెలియజేయాలన్నారు. ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్ లను పక్షపాతం కలిగించడం కోసం, విమర్శలు చేయడంలాంటి ఏదైన పత్రం ముద్రించవద్దన్నారు. సెక్షన్ 127ఏ ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై ఉన్న ఆంక్షలు అతిక్రమిస్తే సబ్ సెక్షన్(1) లేదా సబ్ సెక్షన్ (2) లోని ఏదైనా నిబంధనలను ఉల్లంఘించిన వారికి ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండు వేల రూపాయల వరకు జరిమానా తో లేదా రెండింటితోను శిక్షించబడతారని పేర్కొన్నారు. ఎన్నికల సూపరింటెండెంట్ ఏవీఎన్వి ప్రసాదరావు, ప్రింటర్లు,పబ్లిషర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగిన పదో తరగతి పరీక్ష

**- బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

**- మనసులోని మాటలు వెళ్ళగొచ్చిన విద్యార్థులు**





**తొర్రూర్, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం 18వ తేదీ నుండి పదవ తరగతి ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ప్రశాంతంగా రాసుకోవాలని ఆందోళన చెందకూడదని తొర్రూర్ డి.ఎస్.పి సూచించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని కేంద్రాలలో తొర్రూర్ డిఎస్పి వి సురేష్ సందర్శించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని ఉద్దేశంలో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. పరీక్ష నిర్వహించే సమయంలో ఎవరు కూడా సెల్ ఫోన్లను లోనికి తీసుకు వెళ్ళవద్దని ఇబ్బంది కూడా కనిపెట్టి ఉండాలని అన్నారు. పరీక్షలు రాసేందుకు విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 8:45 గంటలకి చేరుకోనడం మంచిదని 9:35 తరువాత అనుమతించడం జరగదని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని చర్లపాలెం జెడ్ పి పి ఎస్ ఎస్ చెర్లపాలెం సెంటర్ 10045 వివిధ పాఠశాల నుండి ఈ కేంద్రంలో రాయవలసిన విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 200 ఉన్నారని ఎవరు కూడా గైర్హాజరు కాలేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య తెలిపారు. పరీక్షలు రాసి వచ్చిన విద్యార్థిని విద్యార్థులను పి సి డబ్ల్యూ జర్నలిస్ట్ పలకరించగా మొదటి రోజు ఫస్ట్ పేపర్ తెలుగు రాయడం జరిగిందని పరీక్ష కేంద్రంలో ప్రశాంతంగా రాశామని విద్యార్థులు పేర్కొన్నారు.



# టిపిఎస్ఏ మండల అధ్యక్షుడిగా మహబూబ్ పాషా ఎన్నిక



**రామడుగు, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం( టిపిఎస్ఎ)ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా మహబూబ్ పాషా గౌరవ అధ్యక్షులుగా గౌరీ రమేష్ ప్రధాన కార్యదర్శిగా జి మహేందర్ ఉపాధ్యక్షులుగా జి విజయ కోశాధికారి జిసారిక ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి రాజశేఖర్ ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మధుసూదన్ కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ రాజు నవిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు



**హన్మకొండ, మార్చి 18(పిసిడబ్ల్యు న్యూస్):** నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానేజి వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ తో పాటు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ ఇంటెక్ వెల్ ను కమిషనర్ పరిశీలించారు. వరంగల్ నగరానికి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.

# కుడా చైర్మన్‌నీ కలసిన కాంగ్రెస్ నేతలు



**హసన్‌పర్తి, మార్చి 18(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ కుడా చైర్మన్ గా నియమితులైన ఇనుగాల వెంకటరాంరెడ్డినీ హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి పూల బొకే తో శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్ల పెల్లి తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్, మాజీ సర్పంచ్ బంద చంటి రెడ్డి ,65 డివిజన్ అధ్యక్షులు అయ్యాల రాంరెడ్డి దేవన్నపేట గ్రామ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు శ్రీపతి చేరాలు, కొప్పుల సంపత్ సందేల మోహన్ వంగపండ్ల సదానందం ఆరేళ్ల నరేష్ రాజులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆయిల్ సీడ్, గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డిని కలిసిన రాహత్ పర్వీన్, నేతలు



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చెర్మన్‌గా నియమితులైన మా అభిమాన నాయకులు జంగా రాఘవ రెడ్డి తన ఫామ్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి, గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా పాషా, హనంకొండ/ వరంగల్ 11 డివిజన్ మొహమ్మద్ జమీరుద్దీన్ తదితరులున్నారు.

# బాలిక పై లైంగిక దాడి కేసులో నిందితుడికి జీవితఖైదు

**హైదరాబాద్,మార్చి 18 (పిసీడబ్ల్యూ న్యూస్):** బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళ్తే.. 2016 సంవత్సరంలో సరూర్‌నగర్‌లోని ఓ బాలికపై హరీశ్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి నిందితుడికి జీవితఖైదును విధించింది. అలాగే బాధితురాలికి రూ. 10లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.



## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన దొంతుల శ్రీనివాస్



**టేకుమట్ల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రీతం ను భూపాలపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీని గువాస్ ఆదివారం కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోనిఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నివాసంలో దొంతుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి,బోకే అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ నగిరగిరి ప్రీతం ఇలాంటి పదవులు మరెన్నో పొంది, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అమలుపరిచే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా , ప్రజా క్షేత్రంలో ఉంటూ సేవలందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య, భూపాలపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్, దూడపాక అశోక్, సుధాకర్, కొండల్ రెడ్డి, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సాన్వి శ్రీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం చేప్యాల గ్రామానికి చెందిన చెల్పూరి వేణు-దీప దంపతుల 4 సంవత్సరాల చిన్నారి సాన్విశ్రీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయాలను ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి



**భూపాలపల్లి, మార్చ్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లోని దేవి ఫంక్షన్ హాల్ నందు జరిగిన భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు, బోడ పద్మ మనుమరాలు కశ్విక పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ కౌన్సిలర్ నూనె రాజు దేవేందర్ పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ మోరంచపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కరీం ప్రజా నాయకులు, కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పర్యవేక్షించిన స్థానిక సెకండ్ ఎస్సై శాఖాన్

**చిట్యాల, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో పదవ తరగతి . విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సెంటర్ లోపలికి వెళ్ళగానే. బయట వ్యక్తులు.సెంటర్ వద్ద గుంపులు గుంపులుగా ఉండ కూడదని కనీసం. వంద మీటర్ల దూరంలో ఉండాలని.అలాగే పరీక్ష కేంద్రాల వద్ద.144 సెక్షన్ అమల్లో ఉందని. సెకండ్ ఎస్ఐ .శాఖాన్ తెలిపారు పరీక్ష సమయంలో మండల కేంద్ర ంలోని జిరాక్స్ సెంటర్లను. మూసివేయాలని ఆదేశించారు. పిల్లలను పరీక్ష సెంటర్లకు తీసుకువచ్చే వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్. ధరించాలని పరీక్ష కేంద్రాల వద్ద టూవీలర్ అతి వేగంతో వెళ్లే వారిని చర్యలు. తీసుకుంటామని అన్నారు.



## బిజెపి ఓబీసీ మోర్చా హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా బెజ్జంకి పూర్ణ చారి



**పరకాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా పరకాల పట్టణనికి చెందిన బిజెపి 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారిని నియమిం చినట్లు హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్ణాచారి మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని బిజెపిలో పని చేసినందుకు ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇస్తుందని గుర్తు చేశారు. బీజేపీ ఓబిసి మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన బిజెపి హానుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మక్క కి , ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కి, నాంపల్లి శ్రీనివాస్, కి బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీలో ఓబిసి మోర్చా అనేది కీలక భాగమని సుమారు 53% ఉండే బీసీలకు నరేంద్ర మోడీ ఎన్నో అవకాశాలు కల్పించి బిసి ముఖ్యమంత్రిని కూడా చేస్తాన నడం చాలా శుభసూచకమని, తనపై నమ్మకం ఉంచి ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు తన వంతు కర్తవ్యంగా బిజెపిని అగ్ర పదంలో నిలిపెందుకు శయ శక్తుల కృషి చేస్తానని పూర్ణ చారి తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రీతమ్

**- సన్మానించిన ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు**



**మేడ్చల్ మల్కాజ్గిరి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ప్రీతమ్ ను ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు నేతృత్వంలో ఆయన నివాసం వద్ద కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఎస్సీ కార్పొరేషన్ శాఖ కృషి చేయాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని వారు కోరారు. ప్రధానంగా అణగారిన వర్గాలలో కార్మికులు అధికమని, ఆ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అవిరాళంగా కృషి చేయాలని వారు అన్నారు.

## గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వర్ధిల్లాలి

**- అభివాదం చేస్తున్న నాయకులు - ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



**ఖమ్మం, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నూతన కమిటీ సమావేశము జరిగినది. ఈ సమావేశం వీరప్ప సమక్షంలో జరిగినది. ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సిరిగిరి మెన్నెం పాల్గొని నూతన కమిటీని నియమించారు . ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కుల పోరా ట సమితి చైర్మన్ పస్తం సహదేవరాజు గురుజీ (గంధసిరి) , ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కు ల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కళ్ళేం సీతయ్య (పల్లెగూడెం), పస్తం వెంకన్న, చేర్ల కోటయ్య , కె.వి కోటయ్య రాజు , కొండపల్లి గురవయ్య, శ్రీ పాటి నాగరాజు, పస్తం రామరాజు, పస్తం రంగా రావు , గంజాయి కృష్ణ, గంధం జగన్నాథం (వి.ఎం.బంజార), సింగపూర్ శ్రీను (ముస్తాబ్ నగర్), ఆలేటి లక్ష్మణ్, భూతం రామచంద్ర, శ్రీ పాపతి శ్రీను, కళ్యాణం ఏడుకొండలును ఎన్నుకున్నారు.

## యనమాల వెంకటయ్య రెండో వర్ధంతి సభకు ఘన నివాళులర్పించిన కామ్రేడ్స్






**తొర్రూర్, మార్చి 18 (పిసీడబ్ల్యూ న్యూస్):** సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించడమే యనమాల వెంకటయ్య కు మనమిచ్చే ఘన నివాళులని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య ,జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ ఎం శ్రీనివాస్ ,తొర్రూరు మండలంలోని గోపాల్ గిరిలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. గోపాల గిరి గ్రామంలోని ఆయన స్థూపం వద్ద పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు జన్నపరెడ్డి సోమిరెడ్డి ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినారు. మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రసంగిస్తూ వెంకటయ్య జీవితకాలమంతా పేదలు, కూలీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాట ఉద్యమాలు చేసి నిజమైన కమ్యూనిస్టుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంచి గుర్తింపు పొందాడని అన్నారు.మూడవసారి అధికారంలోకి రావాలని మాయ మాటలు చెబుతున్న బిజెపి ప్రభుత్వానికి ఓటమితో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కూలీలు ప్రజలు మధ్యతరగతి ప్రజానీకం కోసం నికరమైన పోరాటాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కారం కోసం పోరాడే ఎర్రజెండా ఒకటే పరిష్కారం అని నమ్మిన వెంకటయ్య దారిలో పయనించే వారికి ఘన నివాళుడు అన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ,గోనిగంటి మోహన్, సిపిఐ నాయకులు గణపురం లక్ష్మణ్ ,నెల్లికుదురు మండల సిపిఎం కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ,వెంకటయ్య ఆప్త మిత్రులు అరిపిరాల మాజీ సర్పంచి వల్లపు మల్లయ్య, కరకాల మాజీ సర్పంచ్ పశులాది వెంకన్న వెంకటయ్య కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## "స్కాన్ ఫర్ స్లీప్" మంచి నిద్ర కోసం అవగాహన

**- మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల్ న్యూరో సైకియాట్రీ సెంటర్**




**మంచిర్యాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**నేటి ఆధునిక జీవితంలో మనిషి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో 'నిద్రలేమి' ఒకటి. సరైన నిద్ర లేకపోవడం వల్ల అలసట,సరిగా ద్యాస లేకపోవడం,మతిమరుపు,డయాబెటిస్ ,గుండె వ్యాధులు,ఫిట్స్ మొదలగు వ్యాధుల తో పాటు మానసిక సమస్యలు కూడా రావచ్చు. వీటన్నిటికీ అవగాహనా కల్పించడానికి 'ప్రపంచ నిద్ర దినోత్సవం' సందర్భంగా మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల న్యూరో సైకియాట్రీ సెంటర్ అద్వర్యం లో "స్కాన్ ఫర్ స్లీప్" అనే కార్యక్రమం మంచిర్యాల్‌కి దగ్గర లోని గాంధారి మైసమ్మ ఏరియా లో నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన శిబిరం లో ప్రత్యేకంగా క్యు ఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలందరు ఆ క్యు ఆర్ కోడ్ ని స్కాన్ చేయడం వల్ల ఆహ్లాదకరమైన నిద్రకు కావాల్సిన సూచనలు ఉన్న సమాచారాన్ని పొందారు.అదేవిధంగా,మంచిర్యాల్ పట్టణ మానసిక వైద్యులు డా.రవి వర్మ,డా.సాయి లక్ష్మి లు, మైండ్ మ్యాటర్స్ సీఈఓ బోగే సత్యం మరియు వాలంటీర్స్ కలిసి ప్రజలందరికి నిద్రలేమి వల్ల కలిగే సమస్యలు, వాటి నివారణ పద్దతులను వివరిస్తూ, సమాచార పత్రాలను పంపిణి చేసారు.ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ "స్కాన్ ఫర్ స్లీప్" కార్యక్రమానికి సందర్శించి మంచి నిద్ర పొందడానికి గల సూచనలు పొందారు. ఇలా కొత్తగా డిజిటల్ విధానాలతో క్యు ఆర్ కోడ్ శిబిరంలో ప్రత్యేక ఆకర్షణగా ఉందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు.ప్రజలందరూ శారీరక ఆరోగ్యం లాగానే మానసిక ఆరోగ్యాన్ని పాటిస్తూ ఏదయినా మానసిక సమస్యలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదని, సైకియాట్రిస్ట్ ,సైకాలజిస్ట్ లను సంప్రదించాలని కోరారు.

## జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ

**- తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి**

**- నాట్య గురువు అన్నం కల్పన శిష్య బృందానికి అవార్డుతో సత్కారం సన్మానం**




**మంచిర్యాల జిల్లా, మార్చ్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. విజయమాధవి సేవా సంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పురస్కరించుకొని నేషనల్ లెవెల్ కూచిపూడి నృత్యం ఫెస్టివల్ ను హైదరాబాద్ భాస్కర ఆడిటోరియం బిర్లా సైన్స్ సెంటర్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన నాట్యగురువులు హాజరయ్యారు.. ఈ నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా? ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి శ్రీ అన్నం కల్పన గారి శిష్య బృందం హర్షిత, మనస్వి, నికిత, ఆరాధ్య, సాధిక, అలోఖి, శ్రీనిక, జ్ఞాపిక, సృష్టి, చైత్ర, వినుజ, దీపాలి, తనుజ, అమర్త్య, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చెశారు. వారి ప్రతిభను గుర్తించి. "నంది అవార్డు" ను ప్రధానం చెసారు.. అనంతరం గరువు అన్నం కల్పన ను "శివ నంది అవార్డ్" తో ఘనంగా సన్మానించారు.

## పాఠశాల పేరా.. విధ్వంసమా!?

**- రోడ్డెక్కిన స్థానిక మహిళలు**

**- పురపాలక చర్యల పట్ల నిరసన-గళమెత్తిన మహిళలు**





**పరకాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పురపాలక సంఘం పరిధిలోని మల్లారెడ్డిపల్లి వీధిలో గల ఓ పాఠశాల యాజమాన్యం అనుచితంగా వ్యవహరిస్తోంది. సోమవారం ఆ వీధికి చెందిన కాలనీవాసులు రోడ్డెక్కారు. పురపాలక సంఘం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పరకాల పట్టణంలోని ఓ పాఠశాల కు చెందిన మురికి. నివాసాల్లోకి చేరుతుంది. దాంతో గతంలోనే చాలాసార్లు స్థానికులు అభ్యంతరం తెలిపిన పురపాలక సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. తాజాగా మురికి నీటితో అవస్థలను ఎదుర్కొంటున్న కుటుంబీకులు తమ వైపు నీరు రాకుండా ఉండేందుకు గోడ నిర్మించుకున్నారు. అయితే పాఠశాల యజమాని పురపాలక సంఘం వారికి సమాచారం ఇచ్చి అక్రమంగా గోడను కూల్చి వేయించారని మహిళలు ఆరోపించారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేసిన తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లామని మహిళలు తెలిపారు. తాము కట్టుకున్న గోడలను కూల్చిన మున్సిపాలిటీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల యజమాన్యం అక్రమంగా నిర్మించుకున్న గేట్లను మూసి వేయించాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభ్యంత తెలిపిన తమకు అసభ్యకరంగా మాట్లాడడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



# అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసినప్పుడే వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసినపుడే వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం రెండు రోజుల సమావేశాలను సోమవారం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయగా కలెక్టర్ వాటిని పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రైతులు ఒకరి నుంచి ఒకరు పంటల సాగు విధానంలో వారి వారి అనుభవాలను తెలుసుకుంటూ అనువైన పద్ధతులను అవలంబించడం వలన వ్యవసాయంలో గణనీయమైన ప్రగతిని సాధించవచ్చని పేర్కొన్నారు. మెరుగైన పద్ధతుల కోసం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ లాభసాటి వ్యవసాయం దిశగా రైతులు సాగాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా వివిధ పంటలలో విభిన్న రకాలను వృద్ధి చేస్తూ యాజమాన్య పద్ధతులను అవలంబించడం లో కృషి చేస్తున్న, వివిధ వ్యవసాయ సాంకేతికతలను రూపొందిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ, మధ్య తెలంగాణ మండల వ్యవసాయ శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఏడీఆర్ రావుల ఉమారెడ్డి 2022 -23 సీజన్లో పరిశోధన ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాతావరణ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, వివిధ పంటలలో చీడపీడల వలన కలిగిన నష్టము, వివిధ పంటలలో వృద్ధి చేసిన రకాలు, రాబోయే సీజన్లో విడుదల చేయబోయే రకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురాం రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ బి. సుధారాణి జెడిఎ సుజాత, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఉషా దయాల్, హనుమకొండ జిల్లా వ్యవసాయశాఖ జెడి రవీందర్ సింగ్, డిహెచ్ఎస్ఓ శ్రీనివాస్, వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. దిలీప్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మాలతి, ఆర్ఈఏసి సభ్యులు రాణాప్రతాప్,తదితరులతో పాటు మధ్య తెలంగాణలోని 11 జిల్లాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# 53వ డివిజన్ చెందిన 100 మంది ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా 53 వ డివిజన్ లో సోమవారం లష్కర్ సింగారం లో డివిజన్ కు చెందిన సుమారు 100 మంది ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి క పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భాంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ధ్వారా నే సాధ్యం అని అన్నారు. బిఆర్ఎస్ పాలనకు విసుగు చెందిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పునిచ్చారు గ్రేటర్ డివిజన్లలో గత ప్రభుత్వం అభివృద్ధి చేసిందేమీ లేదని, డివిజన్లలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని,యువత తెరాస బిజేపి ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం, అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలను నమ్మి కాంగ్రెస్ పార్టీ కి ఓటు





వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేసిందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా పని చేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రేణుకుంట్ల ప్రవీణ్, పుల్ల చిన్న, ఎర్ర శరత్, రేణుకుంట్ల కిరణ్, నద్దునూరుని రవి, శిలువేరు నరేష్, శిలువేరు బాబు,ఎర్ర టోనీ అల్వాని రమేష్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాబా భాయ్, మాజీ డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజ్ ఉల్లా బేగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్ర కావ్య మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.పి. ఆనంద్. ఎర్ర మహేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బొక్కల సదానందం, చిల్పూరి శ్యామ్, ఆరూరి రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధిద్దాం

- ఆల్ ఇండియా ఒబిసి జాక్ పిలుపు
- ఖిలాషాపూర్ కోట నుండి లాల్ ఖిలా వరకు కదం తొక్కుధాం
- హిందు బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు
- సగానికి ఎక్కువ జనాభా గల వారికి సమాన వాటా రావాలి.
- తెలంగాణ బిసి సంక్షేమ సంఘము అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్
- పాలకుర్తిలో ఘనంగా స్వాగతం పలికిన బి.సి నాయకులు

**జనగామ, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టసభల్లో బి.సి ల వాటా సాధన లక్ష్యంతో సబ్బండ బి.సి కులాల సమూహం ఆల్ ఇండియా ఒబిసి జాక్, హిందూ బి.సి మహాసభ, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యలో గత 18 రోజులుగా బి.సి మాహా పాదయాత్ర చేస్తున్న బృందం సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న పాదయాత్రకు మండలంలోని బహుజన సంఘాల నేతలు ఘన స్వాగతం పలికి పూలమాలతో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. కమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన స్వాగత సభలో ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడారు. ఉత్పత్తిలో సగానికి ఎక్కువ భాగంలో బీసీలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఆర్థికంగ, హార్దిక



భాగస్వామ్యం అందిస్తున్నప్పటికీ పరిపాలన వ్యవస్థలో చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ఇన్నేళ్లలో పాలకులంతా విఫలమయ్యారని దుయ్యబట్టారు. కాకా ఖలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్‌లను తుంగలో తొక్కిన పాలకులు ఆధిపత్య కులాలకు మేలు చేసే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించు కోవడంలో చిత్తశుద్ధితో పనిచేశారని, తద్వారా నూటికి 65 శాతం పైగా ఉన్న బీసీలకు అపారమైన నష్టం వాటిల్లుతుందని వారు ఆరోపించారు. బీసీ జనాభాను అన్ని పార్టీలు బి.సి లను ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నాయి తప్ప బీసీలను పాలకులుగా గుర్తించడంలో అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు అన్ని ఆచరణలో బీసీ వ్యతిరేకమైనవేనని వారు విమర్శించారు. చట్ట చట్టసభల్లో బీసీ వాటా సాధించేందుకు పండుగ సాయన్న మొదలుకొని చాకలి ఐలమ్మ, షేక్ బందగి, సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య లాంటి అనేకమంది అమరుల స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలకు జెండాలు మోసిన బి.సి లు ఇకనైనా మేల్కొని మన రాజ్యం కోసం పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇప్పటికైనా బీసీ సమాజం అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలను వదిలేసి మహోద్యమంగా సాగుతున్న చట్టసభల్లో బీసీ వాటా ఉద్యమంలో పార్టీలు, సంఘాలు, కులాలకు అతీతంగా భాగస్వాములు కావాలని, మహిళా బిల్లులో బి.సి మహిళల కోట కల్పించినప్పుడే మహిళల హక్కులు కూడా కాపాడబడుతాయని అన్నారు. ఈ పాదయాత్ర బృందంలో గిర గాని బిక్షపతి, కొంగర నరహరి, సుజాత, విశ్వపథి, గడిపె విమల, మొగిలి బాలస్వామి, అజయ్ పటేల్, సూరారపు రమాదేవి, అనం తుల రాంప్రసాద్, సింగారపు అరుణ, ఏర్రమల్ల శ్రీనివాస్, చెన్న శ్రావణ్ కుమార్, కుంట విజయ్ కుమార్, నర్సింహుల గౌడ్, మహేష్, వీరమని, బొల్లికొండ సుదర్శన్ తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు భూమా రంగయ్య, కమ్మగాని పరమేశ్వర్, మూల వెంకటేశ్వర్లు, గుమ్మడి రాజుల సాంబయ్య, కొనకటి కళింగ రాజు, పులి గణేష్, సంఘి వెంకన్న, ఏదునూరి మదర్, పోలాస సోమన్న తదితరులు పాదయాత్రకు స్వాగతం పలి కి పాదయాత్ర బృందానికి తువ్వాలుతో సత్కరించి సంఘీభావాన్ని ప్రకటించి ఊరు చివరవరకు పాదయాత్రలో బాగమైనారు.

## పెద్ద పదవులు అనుభవించారు

- మళ్లీ పార్టీకి సిద్ధాంతం లేదని మాట్లాడుతారా..?
- జితేందర్ రెడ్డిపై రఘునందన్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,మార్చి18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జితేందర్ రెడ్డి పార్టీ మార్పుపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీలో పెద్ద పెద్ద పదవులు అనుభవించి.. పార్టీకి సిద్ధాంతం లేదని మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కొడుక్కి సీటు ఇస్తే సిద్ధాంతం ఉన్న పార్టీ.. నీకు సీటు ఇవ్వక పోతే సిద్ధాంతం లేదా అని ప్రశ్నించారు. ఏ ఆర్థిక ప్రయోజనాలు కోసం మీరు పార్టీ మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ బంధువులు కంపెనీ అమ్ముతున్న ఫ్లాట్స్ ఏమీ.. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీతో కలిసి ఏమీ మాట్లాడారు.. ఈస్టర్న్ కన్స్ట్రక్షన్ ఎవరిది.. భూములను ఆక్రమించింది ఎంత.. సర్వే నంబర్ 343, 403 లో ఏమీ జరుగుతుందని ప్రశ్నించారు. అడ్డగోలు కన్స్ట్రక్షన్ మీద ఈడీ, ఐటీకి ఫిర్యాదు చేస్తానని రఘునందన్ రావు అన్నారు. తమ దగ్గర పూర్తి సమాచారం ఉంది.. మీరు ఎందుకు పార్టీ మారారో ఆధారాలు తమ దగ్గర ఉన్నాయన్నారు.పాలమూరులో మీరు మీ కొడుకు కోసం పని చేశారా... ఇప్పుడు అధికారంలోకి ఉన్న పార్టీకి మద్దతు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. కన్స్ట్రక్షన్ కంపెనీల నుండి డబ్బులు వందల కోట్లు చేతులు మారాయి.. కాంగ్రెస్ అభ్యర్థులకు ఆ డబ్బులు పంపబోతున్నారని రఘునందన్ రావు తెలిపారు. ఇదిలా ఉంటే.. శుక్రవారం జితేందర్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ ఆశించి నిరాశచెందిన ఆయన తన కుమారుడు మిథున్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్షీ సమక్షంలో ఆయన చేతులు కలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వెంటనే జితేందర్‌రెడ్డికి కేబినెట్ హోదాతో కూడిన రెండు పదవులు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, రాష్ట్ర ప్రభుత్వానికి క్రీడా వ్యవహారాల సలహాదారుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## బాబాసాహెబ్‌కు జ్ఞాన మాల



**మేడ్చల్ మల్కాజ్గిరి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఆదివారం జరిగే కార్యక్రమంలో భాగంగా పూలమాల (జ్ఞాన మాల) ఆర్ జి కె కాలనీ చేతన్య భూమి వద్ద 102 వ జ్ఞాన పూలమాల కార్యక్రమనికి ముఖ్య అతిధిలు గా గుజ్జుక రాజు. వారి పెళ్లిరోజు, అలాగే బిఎస్ రావు వారి జన్మదినం ఇంకొక ముఖ్య అధితి ఆటో యూనియన్ అధ్యక్షులు బ్రమ్మం వచ్చి 102 వ పూల మాల కార్యక్రమం విజయవంతం చేశారు. సంఘము మాజీ అధ్యక్షురాలు పాడుగుల రూప, డాక్టర్ రాజు అబ్బాయి హనీష్ కుమార్‌కు భారత రాజ్యాంగ పుస్తకం బహుకరన చేశారు. ఆర్.జి.కె. కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, సంఘ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూజలు






**తొర్రూరు, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండలం వాల్మీడీ గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసిన నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. వచ్చేనెల ఏప్రిల్ 17వ తేదీన శ్రీరామనవమి రాముల వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగేలా చూడాలని గ్రామస్తులను కోరారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయాన్ని ప్రాంగణం మొత్తం తిలకించిన అనంతరం కళ్యాణ మహోత్సవం ఎలా జరపాలని ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,రాయపర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ,మండల పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్, కండక్టర్‌పై ప్రయాణికుడు దాడి..!

**ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**



**ఆత్మకూర్, మార్చి18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాల్ పల్లి నుండి హనుమకొండ కు వెళ్తున్న టీ ఆర్టీసీ బస్సు ఏపీ 36 జెడ్ 0245 గల బస్సు మందార పేట స్టేజి వద్దకు రాగానే. ఇద్దరు దంపతులు బస్సు ఎక్కారు. ఈ క్రమంలో చందరాజు మద్యం సేవించి ఉండటాన్ని గమనించి డ్రైవర్ మురళి, మహిళా కండక్టర్ సునీత వారిని బస్సులోంచి పడిపోతారనే. పరిస్థితిలో లోపలికి రమ్మనగా. అకారణంగా మాపై దాడి చేశారని, దీంతో ప్రయాణికుల సహకారంతో తాము బస్సును ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి, మాపై దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేయగా, చందా రాజు పై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారని డ్రైవర్ మురళి తెలిపారు. ఈ నేపథ్యంలో దాడిలో గాయపడ్డ డ్రైవర్, కండక్టర్ ను ఆర్టీసీ డిస్పెన్సరీ కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది.



# కీడాకోలాలో ఎస్పీ పాట రీ క్రియేట్


## - వివాదం సర్దుకుందన్న తరుణ్ భాస్కర్



తమ అనుమతి లేకుండా గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటను రీక్రియేట్ చేయడంపై ఆయన తనయుడు ఎస్పీ చరణ్.. 'కీడా కోలా' దర్శకుడు తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌పై న్యాయపరమైన చర్యలకు దిగినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ భాస్కర్ ఈ వివాదానికి వివరణ ఇచ్చారు.. 'కీడాకోలా'లో ఏఐ టెక్నాలజీ ద్వారా ఎస్పీ బాలు వాయిస్ వాడటంపై ఆయన కుమారుడు చరణ్ మీకు లీగల్ నోటీసులు పంపించారని వార్తలు వచ్చాయి. నిజమేనా?' అని విలేకరి ప్రశ్నించాడు. ఇద్దరి వైపు నుంచి కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది. మనకున్న గొప్ప కళాకారులను గౌరవిస్తూ ప్రేక్షకులను అలరించే విధంగా ఏదైనా వినూత్నంగా చేయాలని ప్రతి ఒక్కరూ తాపత్రయ పడుతుంటారు. అమర్యాద పరచాలనే ఉద్దేశం ఎవరికీ ఉండదు. అగ్ర నటీనటులతో వాణిజ్య చిత్రాలు చేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. అలాంటి మనస్తత్వం లేదు. ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాం. కృత్రిమ మేధకూ కొన్ని పరిమితులున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో చాలా ఉద్యోగాలు రిస్క్‌లో పడ్డాయి. రేపు ఏం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వాటిని గౌరవిస్తూ కొత్తగా ఏదైనా క్రియేట్ చేయాలి. కమ్యూనికేషన్ గ్యాప్ తలెత్తి ఉండొచ్చు. కానీ.. ఇప్పుడంతా సర్దుకుంది. సమస్యను పరిష్కరించాం అని తరుణ్ భాస్కర్ బదులిచ్చారు. చైతన్యరావు, రాగ్ మయూర్, బ్రహ్మా నందం, జీవన్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా దర్శకుడు తరుణ్ భాస్కర్ 'కీడా కోలా' తెరకెక్కి ంచారు. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రంలోని ఓ సన్నివేశంలో ఏ.ఐ. సాయంతో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాత్రాన్ని రీక్రియేట్ చేశారు. దీనిపై ఎస్పీ చరణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యుల నుంచి అనుమతి తీసుకోకుండా ఇలా చేయడం నేరమని, తరుణ్ భాస్కర్,మూవీ టీమ్‌కు లీగల్ నోటీసులు పంపించినట్లు కొన్ని రోజుల క్రితం కథనాలు వెలువడ్డాయి.

# రామ్‌చరణ్ మూవీలో అమితాబ్

ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్ట్స్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్.



ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.

# అల్లు అర్జున్ పుట్టిన రోజు

## - పుష్ప-2 అప్‌డేట్ వచ్ఏ ఛాన్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప2. క్రియేటీవ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన కారణంగా.. పార్ట్ 2పై రోజురోజుకి హైప్ నెక్ట్స్ లెవల్ కు చేరుకుంటోంది.అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా ఎక్కడ రాజీపడకుండా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షెరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా గురించి వినిపిస్తున్న చిన్న న్యూస్ అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా అలాంటి న్యూస్ ఒకటి అల్లు అర్జున్ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. చాలా కాలంగా పుష్ప 2 అప్డేట్స్ కోసం అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ, ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో చాలా డిజప్పాయింట్ అవుతున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ కోసం ఓ స్పెషల్ ట్రీట్ అరేంజ్ చేశారట పుష్ప2 మేకర్స్. అవును.. ఏప్రిల్ 8 అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఓ సాలిడ్ అప్డేట్ ఇవ్వాలని ప్లాన్ చేశారట. అయితే అది ఎలాంటి అప్డేట్ అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. సినిమా రిలీజ్ కు మరో నాలుగు నెలల టైం ఉంది కాబట్టి.. ఒక చిన్న టీజర్ లాంటిది రిలీజ్ చేసి సినిమాపై హైపు క్రియేట్ చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.ఇక పుష్ప పార్ట్ 2 విషయానికి వస్తే.. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. మరి భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేయనుందో చూడాలి.




# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్



యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపథ్యంలోనే తన నెక్ట్స్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్ట్స్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ఫ్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబందించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.

# వివాహబంధంలోకి మీతా రఘునాథ్

చిత్రపరిశ్రమలో ఈ ఏడాది పెళ్లి బాజాలు కాస్త ఎక్కువగానే వినిపిస్తున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్, నటాషా దోషి, కృతికర్బందా వంటి కథానాయికలు ఇటీవల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టగా.. తాజాగా ఆ జాబితాలోకి మరో యువ నటి చేరింది. 'గుడ్‌నైట్' తో విజయాన్ని అందుకున్న కోలీవుడ్ భామ మీతా రఘునాథ్. రొమాంటిక్ కామెడీగా రూపొందించిన ఈ చిత్రంలో ఆమె నటనకు సినీ ప్రియులు మనసు పారేసుకున్నారు. ఆమె వివాహబంధంలోకి అడుగుపెట్టారు. జీవిత భాగస్వామితో కలిసి దిగిన ఫొటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'నా హృదయం' అని రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తన భర్త పేరేంటి? వివాహం ఎప్పుడు జరిగింది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. మీతా సొంతూరు ఊటీలో కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం జరిగినట్లు సమాచారం. మరోవైపు, 'గుడ్‌నైట్' చిత్రానికి గాను ఉత్తమ నటిగా ఆమె జె.ఎఫ్.డబ్ల్యూ మూవీ అవార్డును సొంతం చేసుకున్నారు.





# రోడ్డు ప్రమాదానికి గురైన విజయ్ ఆంటోనీ హీరోయిన్.. వెంటిలేటర్‌పై చికిత్స

ప్రముఖ తమిళ, మలయాళ నటి అరుంధతి నాయర్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మార్చి 14వ తేదీన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన అనంతరం సోదరుడితో కలిసి స్కూటీపై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అరుంధతి, ఆమె సోదరుడు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ తిరువనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.అయితే, ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో అరుంధతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయాన్ని నటి సోదరి తాజాగా వెల్లడించారు. ప్రస్తుతం అరుంధతి ప్రాణాలతో పోరాడుతోందని, వైద్యులు ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా ఈ న్యూస్‌ను షేర్ చేసుకుంది. 'వార్తా పత్రికలు, టెలివిజన్ ఛానెల్స్‌లో వస్తున్న వార్తలపై స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. మా సోదరి అరుంధతి నాయర్‌కు మూడు రోజుల క్రితం ప్రమాదం జరిగిన మాట వాస్తవమే. ఈ ప్రమాదంలో అరుంధతి తీవ్రంగా గాయపడింది. తిరువనంతపురంలోని అనంతపురి హాస్పిటల్‌లో ప్రాణాలతో పోరాడుతోంది. వైద్యులు ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు' అని వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు అరుంధతి త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.కాగా, అరుంధతి 2014లో 'పొంగి ఎజు మనోహరా' చిత్రంతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 2016లో విజయ్ ఆంటోనీ 'సైతాన్' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక 2018లో 'ఒట్టకోరు కాముకన్'తో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అరుంధతి చివరిగా 2023లో 'ఆయిరం పోర్కాసుకల్' అనే తమిళ చిత్రంలో కనిపించింది.



# యువ గాయని హారికా నారాయణ్ వివాహం

## - ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఏడడుగుల బంధం



యువ గాయని హారికా నారాయణ్ వివాహం ఘనంగా జరిగింది. తన ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఆమె ఏడడుగులు వేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ పెళ్లి వేడుకలో సంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ, కోటితో పాటు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు తారలు సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ బంధువే హారికా నారాయణ్. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి జర్మనీ వెళ్లాలని కలలు కన్న ఆమె అనుకోనివిధంగా సింగర్ అయ్యారు. తన గానంతో యువతను ఉర్రుతలూగించారు. 'ఆచార్య'లోని 'లాహే లాహే', 'సర్కారు వారి పాట' టైటిల్ ట్రాక్ ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి. నిశ్చితార్థం అనంతరం పృథ్వీనాథ్‌ను పరిచయం చేస్తూ ఇటీవల ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'అందమైన స్నేహం.. ప్రేమ.. ఏడేళ్ల ప్రయాణమిది. నీతో బంధాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అని ఆమె రాసుకొచ్చారు.